క్లుప్తంగా

పెద్దపల్లిలో సీపీఐ నేతలు



సదానందంతో నారాయణ, వెంకటరెడ్డి

పెద్దపల్లిరూరల్: సీపీఐ జిల్లా కార్యదర్శి సదానందం ఇంటివద్ద గురువారం ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి కాసేపు ఆగారు. మేడిగడ్డ బ్యారేజీ వంతెన పరిశీలనకు వచ్చిన సందర్భంగా పెద్దపల్లిలో కొద్దిసేపు ఆగారని సదానందం తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల సమాచారం సేకరించాలి

జూలపల్లి: రానున్న ఎన్నికల కోసం పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతుల సమాచారం సేకరించాలని తహసీల్దారు బషీరోద్దీన్ సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎంపీడీవో వేణుగోపాలరావు, డీటీ అబుబాకర్, ఏవో ప్రత్యూష, ఏఈ ఎంపీవో కిరణ్ ఉన్నారు.

అనాథ బాలికలకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ఉపాధ్యాయుడు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అక్షయ, శ్రీవిద్యకు ప్రైమరీస్కూల్ హెచ్‌ఎం కిషన్‌రెడ్డి, ఆయన స్నేహితులు శేఖర్, సమ్మిరెడ్డి, సురేందర్, వెంకట్, రజనీలు రూ.15వేలు జమచేసి గురువారం అందించారు. ఆరేళ్ల క్రితం తండ్రి కలవేన రాజయ్య మరణించగా ఈ నెల 5న తల్లి రజిత మరణించింది. అక్షయ ఐటీఐ పూర్తి చేయగా, శ్రీవిద్య కొత్తపల్లి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది.

తప్పుడు ప్రచారం నమ్మొద్దు

మంథని: బీజేపీ మంథని టికెట్ చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి కాకుండా మరో వ్యక్తికి వస్తుందనే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీజేపీ బలంగా ఉందని, అది జీర్ణించుకోలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పార్టీ శ్రేణులు సునీల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కాల్వశ్రీరాంపూర్: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రామగుండం సీపీ ఆదేశాల మేరకు కాల్వశ్రీరాంపూర్‌లో గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. జమ్మికుంట వైపు, పందిల్ల క్రాస్‌రోడ్ వద్ద, మంథని వైపు, చిన్న రాతుపల్లి క్రాస్‌రోడ్, పెద్దపల్లి వైపు గంగారం బ్రిడ్జి క్రాస్‌రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం: రైతుబంధు రైతుల ఖాతాలో వేయకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ధర్మారం మండల పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల పెట్టుబడి కోసం అందిస్తున్న రైతుబంధు డబ్బులు ఖాతాలో వేయొద్దని కోరుతూ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్‌చైర్మన్ చొప్పరి చంద్రయ్య, పత్తిపాక సింగిల్‌విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రామారావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజయ్య పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం అందుకుండా కుట్ర

కమాన్‌పూర్: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలైన రైతులకు రైతుబంధు అందకుండా కాంగ్రెస్ కుట్రలకు పాల్పడుతోందని బీఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, ప్రజల చేతిలో కాంగ్రెస్‌కు పార్టీకి గుణపాఠం తప్పదన్నారు. నాయకులు కిషన్‌రెడ్డి, రామారావు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, ఇంతియాజ్, సాగర్, అనిల్, వీరయ్య, రామ్మూర్తి, కుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఆయుర్వేద వైద్యశాల

- డాక్టర్ అందుబాటులో ఉన్నా.. రావడానికి జంకుతున్న రోగులు
- నలభై ఏళ్లుగా పక్కా భవనం కరువు
- సౌకర్యాలు శూన్యం



పెచ్చులూడిన ఆయుర్వేద వైద్యశాల భవనం పైకప్పు

ఓదెల: మండలకేంద్రం ఓదెలలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల శిథిలావస్థలోకి చేరడంతో రోగులు భయాందోళనకు గురవుతున్నారు. ఓదెలలో ఆయుర్వేద వైద్యశాల ద్వారా చుట్టుగ్రామాలకు చెందిన రోగులు వైద్యసేవలు పొందుతున్నారు. ప్రస్తుతం వైద్యశాల పూర్తిగా కూలిపోయే స్థితిలో ఉండటంతో ఆస్పత్రికి రావడానికి ప్రజలు జంకుతున్నారు. పైకప్పు ఎప్పుడు కూలుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వర్తిస్తున్నామని వైద్యసిబ్బంది వాపోతున్నారు. వైద్యశాల భవనం పైకప్పునుంచి పెచ్చులు పడటంతో రోగుల తలలు పగిలి గాయాలైన సందర్భాలున్నాయి. కూలడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇనుప ఊచలు పైకి ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నారు.

సౌకర్యాలు శూన్యం..

నలభై ఏళ్లక్రితం నిర్మించిన ఆయుర్వేద వైద్యశాల ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఆయుర్వేద వైద్యంపై నమ్మకంతో రోగులు పెరగుతున్నప్పటికీ సౌకర్యాలు మాత్రం శూన్యం. హరిపురం, కొలనూర్, నాంసానిపల్లె, కొమిర, మడక గ్రామాలకు చెందిన రోగులు అనేక దీర్ఘకాలిక జబ్బులకు ఆయుర్వేద వైద్యం పొందుతున్నారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ నిత్యం వైద్యసేవలు అందిస్తున్నప్పటికీ వైద్యశాల కూలే స్థితిలో ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. ఓదెల, పొత్కపల్లిలో ఆయుర్వేద వైద్యశాలలు ఉన్నాయి. డాక్టర్, ఫార్మాసిస్టులకు గదులు, మందుల స్టోర్‌రూంలు, మూత్రశాలలు, మరగుదొడ్ల నిర్మాణాలతో పక్కాభవనం నిర్మించాలని మండలప్రజలు, రోగులు కోరుతున్నారు.

పైకప్పు ఎప్పుడు కూలుతుందో..



ఓదెల ఆయుర్వేద వైద్యశాలలో పైకప్పు ఎప్పుడు కూలుతుందోనని భయం వేస్తోంది. ఆయుర్వేద వైద్యంపై నమ్మకంతో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గోపరపల్లె, ఓదెల, హరిపురం, మడక గ్రామాల్లో ఆయుర్వేద వైద్యం వాడకం గురించి ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం.

– డాక్టర్ కమలాకుమారి, ఆయుర్వేద వైద్యశాల

నిధులు మంజూరు చేయాలి



ఓదెల ఆయుర్వేద వైద్యశాల పక్కాభవనానికి నిధులు మంజూరు చేయాలి. ఆయుర్వేద వైద్యంపై నమ్మకంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వస్తున్నారు. ప్రస్తుత భవనం కూలడానికి సిద్ధంగా ఉండటంతో రోగులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖాధికారులు నిధులు మంజూరు చేయాలి.

– సామ ఢిల్లీ శంకర్, మాజీ సర్పంచ్, కొలనూర్

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు



డివిజన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్

ఫెర్టిలైజర్‌సిటీ: బీఆర్‌ఎస్‌తోనే రామగుండం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మితే గోసపడతామని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం రామగుండం కార్పొరేషన్ 14, 39వ డివిజన్‌లలో ప్రజాఅంకిత యాత్ర చేపట్టారు. అనంతరం మాతంగికాలనీలో ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో రాష్ట్రం చీకటిమయం అని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు మెడికల్ కళాశాల, వందపడకల ఆసుపత్రిని కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధించామని అన్నారు. కారు గుర్తుపై ఓటేసి బీఆర్‌ఎస్ ను గెలిపించాలని కోరారు. డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు జెట్టి జ్యోతిరమేశ్, పద్మ, నాయకులు తాటికొండ రాజబాబు, భానుచందర్, ఆడెపు రాజేశం, పల్లె శ్రీనివాస్, మేకల మల్లేశ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. 39వ డివిజన్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు.

స్థానిక అభ్యర్థిని గెలిపించండి

రామగుండం: స్థానికంగా ప్రజల మధ్య ఉండే అభ్యర్థిని గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, కన్నూరి సతీశ్‌కుమార్, ఉప్పరి లక్ష్మణ్, ఇసంపెల్లి తిరుపతి, శివరాత్రి గంగాధర్, సారయ్య నాయక్, మాడిశెట్టి రవీందర్, సిరంశెట్టి శ్రీనివాస్, మూడ్ శేఖర్‌నాయక్ ఉన్నారు.

'అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా'



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

గోదావరిఖని: ఒక్క అవకాశం ఇస్తే రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతానని డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెస్ మక్కాన్‌సింగ్ అన్నారు. పట్టణంలోని లక్ష్మినగర్ వీరాంజనేయ హమాలీ సహకార సంఘం అధ్యక్షుడు పాతపెల్లి ఎల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో గురువారం హమాలీ, అసంఘటిత కార్మికులు కాంగ్రెస్‌లో చేరారు. కాగా వారికి మక్కాన్‌సింగ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే ధ్యేయం

గోదావరిఖని: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ రాజ్‌ఠాగూర్ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సూర్యనగర్‌లోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాజ్‌ఠాగూర్‌తో కలిసి మాట్లాడారు. రాహుల్ పర్యటనతో కార్మిక శ్రేణుల్లో ఉత్సాహం నింపిందన్నారు. నాయకులు నర్సింహారెడ్డి, రాజమౌళి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నెలకంటి రాము

గోదావరిఖని: సీనియర్ యువ నాయకుడు నెలకంటి రాము గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో రాముతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరగా వారికి డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ కండువా కప్పి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిక

రామగుండం: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ నుంచి భారీ సంఖ్యలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షుడు మగ్గిడి చంద్రయ్య, పాలకవర్గ సభ్యుడు కొదురుపాక దేవేందర్, కొదురుపాక పవన్, మగ్గిడి సాగర్, మాధవరావు, గొర్రె చందు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

మంథని: ఓటు హక్కు వినియోగంపై మంథనిలో మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ చౌరస్తా నుంచి బస్సు డిపో మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటుహక్కు వినియోగించుకుంటామని ప్రజాస్వామ్యంలో ఓటు మిస్సైల్ లాంటిదని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి రవూఫ్, మంథని ఆర్డీఓ హనుమ నాయక్, మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, తహసీల్దార్ రాజయ్య, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌తో పాటు నియోజకవర్గంలోని 10 మండలాల అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అన్నివిధాలుగా అభివృద్ధి



ఇంటింటి ప్రచారంలో దాసరి ప్రశాంత్

కాల్వశ్రీరాంపూర్: గతంలో ఎవరూ చేయని అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీ చేసిందని, దాసరి మనోహర్‌రెడ్డిని ఆశీర్వదించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి కోరారు. మండలంలోని పందిల్లలో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. నియోజవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశారని, కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, సర్పంచు దాసరి లావణ్య రమేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, నాయకులు నూనేటి కుమార్‌యాదవ్, రాజిరెడ్డి, కందుల సదానందం, కొత్తూరి రాజు, చాకలి శ్రీకాంత్, సీహెచ్ రామస్వామి, సోసల్ మీడియా ఇన్‌చార్జి రవి, మాజీ సర్పంచ్ కొమురయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

దాసరి మనోహర్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందాం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డినే మళ్లీ ఈసారి ఎన్నికల్లో గెలిపించుకుందామని పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకుడు కడారి కొమురేశ్ అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్, బొంపల్లి గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నాయకులు నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, కొమురయ్య, చంద్రయ్య, రమేశ్, సదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి



ప్రచారంలో మంత్రి కుమార్తె నందిని

ధర్మారం: మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని ఖిలావనపర్తిలో గురువారం మంత్రి కుమార్తె నందిని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపంచాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, సర్పంచ్ సాగంటి కొండయ్య, ఎంపీటీసీ మోతె సుజాత, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పాకాల రాజయ్య, మాజీ సర్పంచ్ మోతె సుజాత, మండల మహిళా అధ్యక్షురాలు గుజ్జేటి కనకలక్ష్మి, నాయకులు దేవి, లావణ్య పాల్గొన్నారు.

పెద్దపల్లిలో ఇంటింటి ప్రచారం



ప్రచారంలో చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని 27వ వార్డులో గురువారం బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్ వునుకొండ సుజాతతో కలిసి మనోహర్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు.

రామగుండంలో..

రామగుండం: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ పరిధిలోని 21వ డివిజన్‌లో పార్టీ ప్రతినిధులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఇసంపెల్లి తిరుపతి, సిరంశెట్టి శ్రీనివాస్, శివరాత్రి గంగాధర్, పెరక శంకర్, సారయ్యనాయక్, కొమ్మురాజుల శ్రీనివాస్, పిల్లి సాయి పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం

జూలపల్లి: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆర్‌ఎస్ లక్ష్యమని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండలంలోని కుమ్మరికుంటలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, కొత్త శ్రీధర్, రాంగోపాల్‌రెడ్డి, కొత్త మల్లేశం, రాజేశ్వర్‌రెడ్డి, కామరాజు, తేజ, అజిత్, సతీశ్ ఉన్నారు.

కమాన్‌పూర్ మండలంలో..

కమాన్‌పూర్: మండలంలోని సిద్దిపల్లెలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్ తాటికొండ శంకర్, ఏఎంసీ వైస్ చైర్మర్ గుర్రం లక్ష్మిమల్లు, నాయకులు ఇనగంటి రామారావు, గడుప కృష్ణమూర్తి, జాబు సతీశ్, బంగారు గట్టయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ రైతులకు అవగాహన సదస్సు

పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాల రైతులకు ఈసాలతక్కళ్లపల్లి గ్రామ శివారులో గల శ్రీసమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణంలో ఆయిల్‌పాం సాగు, యాసంగి పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏఈఓ యోజన గురువారం తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అదేవిధంగా పెద్దపల్లి డీసీఎంఎస్ గోదాంలో రైతులకు యాసంగి సీజన్‌లో కావాల్సిన పెసరు, మినుము, శనగ, వేరుశనగ(పల్లి) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్‌తో వెళ్లి విత్తనాలు తీసుకోవచ్చని పేర్కొన్నారు.

✦ టీబీజీకేఎస్ నాయకుల ఆరోపణలు సరికాదు

రామగిరి: రామ్‌లీలాపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారని టీబీజీకేఎస్ నాయకులు చేసే ఆరోపణలు సరికాదని ఆర్జీ-3 డివిజన్ ఐఎన్‌టీయూసీ వైస్ ప్రసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రాజకీయ ప్రమేయం ఎక్కువైందని, రావణ దహన కార్యక్రమానికి సంబంధించిన అన్ని పనులు సింగరేణి సంస్థకు సంబంధించిన కార్మికులు నిర్వహిస్తుంటే యాజమాన్యం ఆయా రాజకీయ పార్టీలకు వత్తాసు పలుకుతూ వేడుకలు నిర్వహించడం తప్పు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజకీయ నాయకులకు వత్తాసు పలికే అధికారులపై ఫిర్యాదులు చేస్తే తప్పేంటన్నారు. రాజకీయ జోక్యంతో సంస్థకు సంబంధించిన రూ.వేల కోట్లు పక్కదారి పోతున్నా పట్టించుకోని టీబీజీకేఎస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

✦ బీఆర్‌ఎస్ మండల లీగల్ సెల్ అడ్వైజర్‌గా మహేందర్

కమాన్‌పూర్: బీఆర్‌ఎస్ మండల లీగల్ సెల్ అడ్వైజర్‌గా జూలపల్లికి చెందిన ఇరుగురాల మహేందర్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం నియామక పత్రం అందజేశారు.

✦ వైభవంగా అమ్మవారి నిమజ్జనం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని నేతాజీ సుభాష్ యువసేన ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన అమ్మవారి నిమజ్జన ఊరేగింపు శోభాయాత్ర గురువారం వైభవంగా నిర్వహించారు. మహిళల కోలాటాలు, నెత్తిన బోనాలతో చేసిన విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

✦ ఎమ్మెల్యేగా ఆదరించి గెలిపించాలి

పాలకుర్తి: రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా న్యూఇండియా పార్టీ తరఫున బరిలో నిలుస్తున్న తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించాలని పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వేముల అశోక్ కోరారు. బసంత్‌నగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో ఉపాధి లేక ఎంతోమంది యువకులు నిరుద్యోగులుగా మారుతున్నారని, తనను గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అదేవిధంగా రైతులకు గ్రామాల్లోనే మార్కెట్ సౌకర్యంతో పాటు పంటలు నిల్వ చేసేందుకు గోడౌన్‌లను నిర్మిస్తామన్నారు. సమావేశంలో పార్టీ అధ్యక్షుడు జె.వి.రాజుపటేల్, ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, గోపాల్, జనగామ తిరుపతి, చాణక్య పాల్గొన్నారు.

✦ రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

రామగిరి: కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మ్యాదరబోయిన కుమార్ యాదవ్ ఆరోపించారు. సెంటినరీకాలనీ తెలంగాణ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

✦ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో సాయి కిషోర్‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రామగుండం ప్రెసిడెంట్ విజయలక్ష్మి, బంక రామస్వామి, చంద్రమౌళి, బాలసాని స్వామిగౌడ్ పద్మ, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కళావతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పట్టణాల సుందరీకరణ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ సర్కార్‌తోనే ప్రజలకు సంక్షేమం, పల్లెలు, పట్టణాల సుందరీకరణ జరుగుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పలువురు నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పేదలకు పెద్ద కొడుకుగా సీఎం కేసీఆర్ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌నే ఎన్నుకోవాలని కోరారు. నాయకులు రవి, లావణ్య, సాయి, అనిల్, దేవేందర్, దీపక్, మనోహర్, రామకృష్ణ, గణేశ్, సన్నీ, కృష్ణ, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ పాల రామారావు, ఎంపీపీ బాలాజీరావు, రాజమల్లయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన



ప్రచారం చేస్తున్న విజయరమణారావు

జూలపల్లి: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకపాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్ ఓటమి ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని తేలుకుంటలో గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు కొంపెల్లి స్వామి, మంద రమేశ్, సుదగోని నర్సయ్య, కనకం తిరుపతి, అంజయ్య, శ్రీకాంత్, డాక్టర్ శ్రీకాంత్, అంజయ్య, మధుకర్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

ఎలిగేడు: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి, పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్దికుంట గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం మండలంలోని శివుపల్లిలో విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సుల్తానాబాద్ జెడ్పీటీసీ మినుపాల స్వరూపరాణి, నాయకులు అంతటి అన్నయ్యగౌడ్, దామోదర్‌రావు, సతీశ్, వరప్రసాద్, మహేందర్, మల్లయ్య, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, రాజు, శ్రావణ్, సందీప్, సంపత్‌రావు, రాజు, చిన్న రాజు, కుమార్ పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో పోటీచేస్తున్న



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: ఉన్నతమైన చదువులు చదివి.. ఉద్యోగాన్ని కాదని ప్రజాసేవ చేయాలనే ఆలోచనతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో గురువారం పలు పార్టీలకు చెందిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రాజు, బాబు, మధుకర్, హరికృష్ణ, కుమార్, అంజయ్య, రాము తదితరులు ఉన్నారు.

బీఎస్పీతోనే బహుజనులకు అధికారం

జూలపల్లి: బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యమవుతుందని బీఎస్పీ నియోజకవర్గ కోకన్వీనర్ దేషబోయిన అఖిల అన్నారు. మండలంలోని వడ్కాపూర్‌లో బీఎస్పీ పార్టీ తరఫున ఇంటింటా కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థి దాసరి ఉషను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు సీపెలి కొమురయ్య, నాయకులు మల్లారపు మల్లేశం, కత్తెర్ల లక్ష్మణ్, మోదుంపెల్లి స్వామి, కట్ల రాజేశం, గోలి శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

సుల్తానాబాద్: మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత కోరారు. సుల్తానాబాద్ పట్టణంలోని 6, 7వ వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలకు విద్య అందుబాటులో ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్లు జ్ఞానేశ్వరి, మమత, అరుణ, గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, ముత్యం రమేశ్, పారుపల్లి గుణపతి, మధు, సర్వేష్, తిప్పారపు దయాకర్, ఇల్లారావు, తిప్పారపు కమల పాల్గొన్నారు.